# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని పలివెల గ్రామానికి చెందిన వరికుప్పల లక్ష్మమ్మ భర్త శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యానికి గురి అయి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందారు. మెరుగైన వైద్య చికిత్స కోసం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరు అయిన రూ.16,000/- సీఎం సహాయ నిధి చెక్కును గురువారం స్థానిక కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పలివేల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బాసరాజు యాదగిరి, నాయకులు ఆనగంటి కృష్ణ, శికీలమెట్ల శివ తదితరులు పాల్గొన్నారు.


సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శుక్రవారం 21, మార్చి 2025 పేజీలు - 8


# మహిళ చదువుకుంటే దేశమే అభివృద్ధి చెందుతుంది

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని రామగిరిలో ఉన్న మహిళా డిగ్రీ కళాశాలలో కోటి రూపాయల ఎస్ డిఎఫ్ నిధులతో నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ చదువు ప్రతి ఒక్కరికి చాలా ముఖ్యమని, కుటుంబాలు బాగుపడాలంటే ప్రతి ఒక్కరు చదువుకోవాలి అన్నారు. ఇంటర్మీడియట్ విద్య జీవితాన్ని మార్చే సమయమని, అందువలన సమయాన్ని వృధా చేసుకోకుండా కష్టపడి చదివి పైకి రావాలని, సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న మహిళలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థినిలు చదవాలన్నారు. రామగిరి మహిళా డిగ్రీ కళాశాలను దశలవారీగా అంచలంచలుగా అభివృద్ధి చేస్తున్నామని, అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. నిర్మాణంలో ఉన్న మరో నూతన బ్లాక్ ను త్వరలోనే ప్రారంభిస్తామని, అంతేకాక బయోటెక్నాలజీ ల్యాబ్‌ను పూర్తి చేయిస్తామని తెలిపారు. విద్యార్థినిలు సెల్ ఫోన్‌ను తక్కువగా వాడాలని, సెల్ఫోన్‌తో అనేక ఇబ్బందులు ఎదురవుతాయని చెప్పారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా జూనియర్ కళాశాలను బాగా అభివృద్ధి చేయడం జరిగిందని, 400 నుండి 3000 వరకు విద్యార్థుల సంఖ్యను పెంచడం జరిగిందని, అలాగే మహిళా డిగ్రీ కళాశాలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, ఈ సంవత్సరం స్టేట్ ర్యాంకు సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధిలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 65 ఏటీసీలను మంజూరు చేసిందని, నల్గొండ ఏటిసిని త్వరలోనే ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో సాధికారత సాధిం చేందుకు విద్య చాలా ముఖ్యమన్నారు. అందువల్ల విద్యార్థినీలు బాగా చదువుకోవా లని, తల్లిదండ్రులు ఎన్నో కష్టాలకు ఓర్చి పిల్లలను చదివిస్తారని, అందువల్ల కష్టపడి చడవాలన్నారు. ప్రభుత్వం కల్పించే ఉపకార వేతనాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రిన్సిపల్ శ్రీనివాసరాజు మాట్లాడగా, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఆర్డీఓ వై.అశోక్ రెడ్డి, ప్రతీక్ ఫౌండేషన్ చైర్మన్ గోనారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్,ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు. అనంతరం మంత్రి ఎస్ఎల్‌బిసి కాలని ప్రభుత్వ మెడికల్ కళాశాల పక్కన మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించే పెట్రోల్ పంపు, రెస్టారెంట్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. కాగా 381 సర్వే నంబర్‌లో పెట్రోల్ పంపు, రెస్టారెంట్ మహిళా సమాఖ్యల ద్వారా నిర్వహించేందుకుగాను రెండు ఎకరాల స్థలాన్ని సిద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అనంతరం ఎస్ఎల్‌బిసి బత్తాయి మార్కెట్లో నిర్మాణంలో ఉన్న తాగునీటి వాటర్ ట్యాంక్‌ను తనిఖీ చేశారు. వాటర్ ట్యాంకు పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డిఆర్డిఓ శేఖర్ రెడ్డితో పాటు, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ తదితరులు ఉన్నారు.







# చరిత్రలో నిలిచిపోయే విధంగా బడ్జెట్

## కాలువల పూర్తికి 37 కోట్లు




**ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో**

రాష్ట్ర ప్రభుత్వం బుధవారం శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ చరిత్రలో నిలిచిపోయే బడ్జెట్ అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ అందరికీ ప్రతిఫలాలు అందించే విధంగా బడ్జెట్లో ప్రయత్నించడం జరిగిందని తెలిపారు. బడ్జెట్లో ఇరిగేషన్ పెద్దపీటవేయగా, అందులో నల్గొండ జిల్లా ముందుందన్నారు. నల్గొండ జిల్లాలో ఈ రబిలో లక్ష ఎకరాల ఆయకట్టు పెరిగిందని, దీని ద్వారా దాన్యం దిగుబడి పెరిగినప్పటికీ రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని త్వరలోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు. బ్రాహ్మణ వెళ్లెములకు బడ్జెట్లో రెండింతలు నిధులు పెంచడం జరిగిందని, బ్రాహ్మణ వెల్లములలో నీళ్ల నింపడం ద్వారా భూగర్భ జలాలు పెరిగాయని, కాలువలు, ప్రాజెక్టు పనులు పూర్తి చేసేందుకు గాను 37 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగిందని, డిసెంబర్ నాటికి లక్ష ఎకరాలకు నీరివ్వాలన్న లక్ష్యాన్ని పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. ఎస్ఎల్‌బిసీలో ప్రమాదం జరిగి 8 మంది చనిపోవడం బాధాకరమని అన్నారు. పాఠశాల విద్యలో భాగంగా 11 వేల కోట్ల రూపాయలతో 58 ఇంటిగ్రేటెడ్ పాఠశాలు ఒక్కొక్కటి 200 కోట్లతో నిర్మిస్తున్నామని, ఇందులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అన్ని వర్గాల పిల్లలకు 6 నుండి 12వ తరగతి వరకు ఉచిత విద్యను అందించడం జరుగుతుందని, ధనవంతుల పిల్లలు చదువుకున్నట్లుగానే ఈ పాఠశాలల్లో పిల్లలు చదువుకోవచ్చని స్పష్టం చేశారు. వృత్తి విద్య, ఉపాధి అవకాశాలలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఏటీసీలను మంజూరు చేయడం జరిగిందని, నల్గొండలో 75 కోట్ల రూపాయలతో నిర్మించిన ఏటిసిలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.యువతకు ఉద్యోగ అవకాశాలలో భాగంగా స్కిల్ యూనివర్సిటీ, జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆర్ అండ్ బి బడ్జెట్లో భాగంగా 5900 కోట్లతో 12,000 కిలోమీటర్ల రోడ్లకు వచ్చేనెల 2న టెండర్లు పిలువనున్నామని తెలిపారు.

మిగతా 2లో

# ప్రజల సమస్యల పరిష్కారమే కమ్యూనిస్టుల ఎజెండా

## సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట రెడ్డి



**నల్లగొండ జిల్లా బ్యూరో**

సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడమే కమ్యూనిస్టుల ఎజెండా అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి అన్నారు. ఇటీవల కాలంలో ఎమ్మెల్యే కోటలో ఎమ్మెల్సీగా ఎన్నికైన సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యంకు స్థానిక సిపిఐ కార్యాలయం మగ్దూమ్ భవన్‌లో గురువారం ఘనంగా సన్మానం చేశారు. సన్మాన కార్యక్రమానికి పల్లా వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా

మిగతా 2లో

# వెంకటయ్య మృతి తీరని లోటు

## - కొలిశెట్టి బుచ్చి పాపయ్య



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల పరిధిలోని తాడువాయి గ్రామంలో జిల్లేపల్లి వెంకటయ్య దశదినకర్మ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యాన్ని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలిశెట్టి బుచ్చి పాపయ్య గురువారం వారి కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లెపల్లి వెంకటయ్య మరణం తాడువాయి గ్రామానికి తీరని లోటుని వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అన్ని విధాల ఆదుకుంటామని వారి కుటుంబానికి భరోస ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో మునగాల మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు జిల్లెపల్లి శ్రీనివాస్, సోమ పంగు గోపి,మాజీ వార్డ్ మెంబర్ జిల్లెపల్లి బాలకృష్ణ, కొండమీది గురవయ్య, సురేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు దానియేలు కోట నాగరాజ్, కొండమీది సాంబయ్య, శ్రీనివాస్ కుటుంబ సభ్యులు జిల్లపల్లి పవన్, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ కంటే పుస్తకమే భవిష్యత్తు

## - ఎస్ఐ ప్రవీణ్ కుమార్



మునగాల, మేజర్‌న్యూస్ : సూర్యాపేట చార్లేట్ చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జాటోతు డేవిడ్ రాజు ఆధ్వర్యంలో స్థానిక మునగాల మండలం సబ్ - ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ చేతులు మీదుగా మునగాల మండలం కేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులకు ప్యాంట్లు, పేన్నులు, జామెంట్రీ బాక్సులు, గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్లు ఎక్కువ గా వాడటం ద్వారా సైబర్ నేరాలకు గురి కావాల్సి వస్తుందని,పదవ తరగతి వరకు ఫోన్లు అతిగా వాడకుండా అవసరము మేరకే వినియోగించుకోవాలని తెలిపారు. మాట్లాడుతూ 100 మరియు 1930 నెంబర్లను గుర్తుపెట్టుకొని అవసరమున్న పెంపుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సెల్ పోన్ కంటే పుస్తకము భవిషత్ ను తీర్చి దిద్దుకుంది అని తెలిపారు. జాతీయ మానవ హక్కుల సమైఖ్య మీడియా ప్రతినిధి దుర్గం ప్రభాకర్ పదవ తరగతి విద్యార్థులను ఆశీర్వదించారు.చారిటబుల్ జనరల్ సెక్రటరీ జాటోతు శేఖర్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాసరెడ్డి, పాఠశాల చైర్మన్ జానకీ వనజ, ప్రిన్సిపాల్ ముల్లంగి జాకబ్ రాజు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రలో నిలిచిపోయే విధంగా బడ్జెట్

(మొదటిపేజీ తరువాయి)

నూతన హైకోర్టు భవనాన్ని, 2700 కోట్లతో ఉస్మానియా ఆసుపత్రి నూతన భవనాన్ని నిర్మించనున్నామని చెప్పారు. రుణమాఫీ కింద నల్గొండ జిల్లాలో 2400 కోట్లు మాఫీ చేయడం జరిగిందని అన్నారు. గతంలో ఎన్నడు లేనివిధంగా ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షనర్లకు ప్రతినెల ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం నిర్మించిన మేడిగడ్డ, కాలేశ్వరం కృంగిపోయిన విషయాన్ని గుర్తు చేశారు. బడ్జెట్లో ప్రస్తావించని అంశాలను సైతం తమ ప్రభుత్వం చేపడుతుందని, జిల్లాను అన్ని రంగాలలో మరింత ముందుకు తీసుకెళ్తామని, ఎస్ఎల్‌బిసిని పూర్తి చేస్తామని చెప్పారు. గత ప్రభుత్వం జిల్లాలో 973 ఇండ్లు కట్టినప్పటికీ ఏ ఒక్క గృహ ప్రవేశం చేయలేదని, కానీ తాము అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ వేసవిలో ఒక ఎకరం పంట ఎండిపోకుండా రబి పంటలకు సాగు నీరూ అందిస్తున్నామని, అలాగే తాగునీటికీ, విద్యుత్తు ఇబ్బందులేకుండా ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్ష నిర్వహించి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే కమ్యూనిస్టుల ఎజెండా

(మొదటిపేజీ తరువాయి)

హాజరై మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో ఎన్నికల ఒప్పందం కుదిరించుకొని ఎన్నికలో సిపిఐ ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం నియోజకవర్గం నుంచి పోటీ చేయడం జరిగిందని ఆ ఒప్పందం ప్రకారమే రెండు ఎమ్మెలు ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈసారి మునుగోడు నియోజకవర్గానికి చెందిన నెల్లికంటి సత్యంకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఎమ్మెల్సీ పదవితో ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా సకల జనుల సమస్యల పరిష్కారం కోసం శాసనమండలిలో గొంతు వినిపించేందుకు కృషి చేయడం జరుగుతుంది అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేపించడానికి పనిచేస్తామన్నారు. గత పది ఏండ్లుగా శాసనసభలో, శాసనమండలిలో పేదల పక్షన మాట్లాడే గొంతుక కమ్యూనిస్టులు లేకపోవడం వల్ల ప్రజా సమస్యలు పరిష్కరించలేదని నేడు శాసనసభలో, ఎమ్మెల్యే సీపీఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావుతో పాటు శాసన మండలిలో సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ఇద్దరు పేదల పక్షాన బలమైన వాణి వినిపిస్తారన్నారు. ముఖ్యం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎస్ఎల్‌బిసి, డిండి ఎత్తిపోతల పథకం, బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్ట్‌తోపాటు మూసి పరివాహక ప్రాంతంలోని కాల్వలు పూర్తి చేయడంలో గత ప్రభుత్వం ఏడు ఎనిమిది సంవత్సరాల కాలం పాటు మాటలతో కాలం గడుపుతూ నిర్లక్ష్యానికి గురిచేశారని విమర్శించారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రాజెక్టుల పూర్తి కోసం సాంకేతికపరమైన అనుమతులు తీసుకొని పూర్తి చేయాలని లేని పక్షంలో ప్రభుత్వాన్ని ఒప్పించి, మెప్పించి అవసరమైతే పోరాటాలు చేస్తామన్నారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నాకు ఇచ్చిన అవకాశంతో శాసనమండలిలో ప్రజా గొంతుకగా శాసనమండల్లో ప్రశ్నిస్తానని చెప్పారు. సిపిఐ జిల్లా ఉమ్మడి నల్గొండ జిల్లాలో నాటి నుంచి నేటి వరకు పీడిత తాడిత అనగారిన వర్గాల పేద ప్రజల పక్షాన కమ్యూనిస్టు పార్టీ పనిచేస్తుందని అదే స్ఫూర్తితో తాను కూడా పని చేస్తానన్నారు. నల్గొండ జిల్లా నుంచి రావి నారాయణరెడ్డి, బొమ్మగాని ధర్మబిక్షం, ఆరుట్ల రామచంద్ర రెడ్డి, కమలాదేవి, భీమిరెడ్డి నరసింహారెడ్డి మల్లు స్వరాజ్యం ఉజ్జని నారాయణరావు, గుర్రం యాదగిరి రెడ్డి లాంటి యోధాను యోధులు ప్రజాప్రతినిధులుగా ప్రాతినిధ్యం వహించారని గుర్తు చేశారు. యోధానుయోధుల అనుభవాలు వాళ్ళ స్ఫూర్తితో జిల్లాలో కమ్యూనిస్టు పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. కమ్యూనిస్టులకు పదవి కాదు వచ్చిన పదవితో బాధ్యతగా పని చేస్తారని ఆ అవకాశం తనకు రావడం సంతోషకరమన్నారు. జిల్లాలో ప్రజా సమస్యలతో పాటు కమ్యూనిస్టు పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. సన్మాన కార్యక్రమానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి అధ్యక్షత వహించగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి సీనియర్ నాయకులు ఉజ్జని రత్నాకర్ రావు, మల్లెపల్లి ఆదిరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్ కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి బంటు వెంకటేశ్వర్లు బలుగూరి నరసింహ, టి.వెంకటేశ్వర్లు, గురుజ రామచంద్రం ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కురిమిద్దె శ్రీనివాస్ పల్లె నరసింహ బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనంజయ నాయుడు, టిడిపి నాయకులు ఎల్వి యాదవ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు చీర పంకజ్ యాదవ్ గుర్రం వెంకటరెడ్డి, ప్రజాసంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్సీగా ఎన్నికైన నెల్లికంటి సత్యంను సిపిఐ పార్టీనాయకులు ప్రజాసంఘాలతో పాటు కుల సంఘాలు, ఉపాధ్యాయ కార్మిక, మెడికల్ కార్మిక ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో పుష్పగుచ్చలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు.

# విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో మొండి చేయి

## - చింతల శివ

భువనగిరి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్ సమా వేశాల్లో విద్యారంగానికి 30% నిధులు కేటాయిచాలని, బడ్జెట్‌ను సవరిం చాలని, పెండింగ్‌లో ఉన్న 4300 కోట్లు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ లావుడియ రాజు డిమాండ్ చేశారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర పత్రాలను భువనగిరి జిల్లా కేంద్రంలో ప్రిన్స్ చౌరస్తా దగ్గర జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దాహనం చేసి, నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి రాష్ట్ర బడ్జెట్ 3,04,956 కోట్లు బడ్జెట్లో, విద్యారంగానికి 24,108 కోట్లు కేటాయించడం జరిగింది కేవలం 7.57% మాత్రమే కేటాయించారు, కొటారి కమిషన్ ప్రకారం విద్యా రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని చెబుతుంది కానీ కొఠారి కమిషన్ ప్రకారం విద్యారంగానికి కేటాయింపులు చేయడం లేదు కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల హామీలో విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామని, కానీ బడ్జెట్ 7.57% మాత్రమే కేటాయించడం జరిగింది. ఇది ఏమాత్రం విద్యారంగానికి సరిపోదు గత బడ్జెట్లో విద్యారంగానికి 21,292 కోట్లు కేటాయించారు. ఈ బడ్జెట్లో 24,108 కోట్లు కేటాయించారు. గత బడ్జెట్‌తో పోల్చుకుంటే నామమాత్రం పెంచినట్లు ఉన్నది కానీ ఇది ఏ మాత్రం విద్యారంగ పరిరక్షణ ప్రభుత్వ బడులు సరిపోవు, ఈ బడ్జెట్లో పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఊసే ఎత్తలేదు మూడు న్నర సంవత్సరం నుంచి 4300 కోట్ల స్కాలర్షిప్ పెండింగ్లో ఉన్నాయి, సంక్షేమ హాస్టల్ పూర్తిగా శిథిల వ్యవస్థలో ఉన్నాయి అద్దె భవనాల్లోనే కొనసాగిస్తున్నారు. వాటి మరమ్మత్తులకు నూతన భవనాలకు ఈ బడ్జెట్‌లో కేటాయింపు చేయలేదు అదేవిధంగా గురుకులాలు పూర్తిగా అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి వాటికి సొంత భవనాలు ఏర్పాటు చేస్తామని చెప్పినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం దానికి అనుకూలంగా బడ్జెట్‌లో కూడా నిధులు కేటాయించలేదు, జిల్లా కేంద్రం భువన గిరిలో ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల, చౌటుప్పల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల




కోసం బడ్జెట్ నిధులు కేటాయించలేదు, యూనివర్సిటీ అభివృద్ధికి నిధుల కేటాయించలేదు. గత ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి మెడికల్ కళాశాలకు బడ్జెట్లో కేటాయింపు చేయలేదు ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్న అని చెప్పినటువంటి ప్రభుత్వం ఈ బడ్జెట్లో నిధులు కేటాయించలేదు పూర్తిగా విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు ఇంటిగ్రేషన్ పాఠశాలను ఏర్పాటు చేస్తామన్న ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో కూడా తగినటువంటి నిధులు కేటాయించలేదు భువనగిరి జిల్లాలో ఏర్పాటు చేస్తున్నటువంటి ఇంటిగ్రేషన్ పాఠశాలకు ఇప్పటివరకు నిధులు కేటాయించకుండా కాలయాపన చేస్తాన్నది అదేవిధంగా ప్రభుత్వ పాఠశాల, ఉన్నత పాఠశాల, ఉన్నత విద్యకు ఈ బడ్జెట్లో కేటాయింపు చేయలేదు. ఖాళీగా ఉన్నటు వంటి ఉపాధ్యాయుల పోస్టుల భర్తీపై నిధులు కేటాయించలేదు కావున ప్రభుత్వం బడ్జెట్‌ని పునరాలోచించి ప్రభుత్వ విద్య పరిరక్షణకై విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఈర్లరాహుల్, పట్టణ అధ్యక్షులు నెహాల్, జిల్లా కమిటీ సభ్యులు కార్తీక్, భవాని శంకర్, పట్టణ నాయకులు మహేష్, వినయ్, మస్తాన్, డివైఎఫ్ఐ నాయకులు సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు పంపిణి

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలో గల తమ్మర బండ పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్ష రాయనున్న విద్యార్థులకు ప్యాడ్స్,స్కేల్ పెన్నులను బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్ఎంపి డాక్టర్ కందుల శ్రీకాంత్, అలవలపురం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అప్పారావులు గురువారం పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు 2025 సంవత్సరంలో మార్చి 21వ తారీఖున రాయబోయే పరీక్షలు మంచిగా రాసి తల్లిదండ్రులకు గురువులకు పేరు తీసుకురావాలని కోరారు. 10/10 ఉత్తీర్ణత సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, తమ్మరబండ పాలెం స్కూల్‌కు విద్యా బోధకులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు.



# భగత్ సింగ్ స్ఫూర్తితో గంజాయి, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడాలి

- డివైఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి కట్ట లింగస్వామి

- బెట్టింగ్ యాప్‌లకు బలికావద్దని విద్యార్థులకు, యువతకు పిలుపు

మునుగోడు, మేజర్‌న్యూస్ : భారత స్వాతంత్ర సమరయోధులు షాహిద్ భగత్ సింగ్ స్ఫూర్తి తోటి యువకులు, విద్యార్థులు డ్రగ్స్, గంజాయికి వ్యతిరేకంగా పోరాడాలని డివైఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి కట్ట లింగస్వామి కోరారు. గురువారం మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ-డివైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లా 94వ వర్ధంతిని సందర్భంగా భగత్ సింగ్ స్మారక విద్యార్థి, యువజన ఉత్సవాలలో భాగంగా సే నో టు డ్రగ్స్ అనే పేరు తోటి విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ సమాజంలో విద్యార్థులు, యువత గంజాయి, డ్రగ్స్ కి అలవాటు పడుతున్నారని, కొన్నిచోట్ల వీటివల్ల ప్రాణాలు కోల్పోవడమే కాకుండా, సమాజంలో చీడపురుగులుగా తయారవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మన చుట్టుపక్కల ప్రాంతంలో గాని, గ్రామంలో గాని గంజాయి, డ్రగ్స్‌కి అలవాటు పడినట్టు తెలిసిన, వీటిని సరఫరా చేస్తున్నట్టు తెలిసినా కూడా డయల్ 100కి, స్థానిక పోలీస్ స్టేషన్‌కి సమాచారం అందించే విధంగా మన కృషి ఉండాలని కోరారు. ఎస్ఎఫ్ఐ-డివైఎఫ్ఐ




సంఘాలు విద్యార్థుల యువజన భవిష్యత్తు కోసం, వారు మంచి మార్గంలో ఉండాలని అనే కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ సమాజం మార్పు కోసం కృషి చేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు బొడ్డుపల్లి నరేష్, యసరని వంశీకృష్ణ, మండల సహాయ కార్యదర్శి యాట శ్రీకాంత్, చెనగోని గణేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు మధు, మధుకర్, భాను ప్రకాష్, శశి, వివిధ పాఠశాలల విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

## గ్రామీణ రహదారులకు

# తెలంగాణ ప్రజా ప్రభుత్వం పెద్దపీట

- ఇచ్చిన మాట మేరకు అన్ని హామీలు నెరవేరుస్తాం - ఎమ్మెల్యే బాలునాయక్





చింతపల్లి, మేజర్‌న్యూస్ : గ్రామీణ రహదారులకు తెలంగాణ ప్రజా ప్రభుత్వము పెద్దపీట వేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. చింతపల్లి మండల పరిధిలోని కిష్టరాయిన్‌పల్లి, పి.కే.మల్లేపల్లి, ఎం.మల్లేపల్లి గ్రామాలలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు మరియు తక్కళ్ళపల్లి గ్రామం నుండి ఎం.మల్లేపల్లి వరకు 4కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యేకి పలు గ్రామల నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు శాలువాతో ఘనంగా సత్కరించారు. దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో గ్రామాలకు మహర్దశ వచ్చిందన్నారు. రాష్ట్రంలో పాలకుల చేతుల్లో నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైన అనేక గ్రామాలు కాంగ్రెస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. గ్రామాభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను గ్రామ ప్రజలందరికీ చేరే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,జిల్లా నాయకులు, మండల ముఖ్య నాయకులు, మాజీ ఎంపీపీలు,మాజి జడ్పీటీసీలు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సింగల్ విండో చైర్మన్లు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,గ్రామ శాఖ విభాగం అధ్యక్షులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కౌన్సిలర్ శ్రావణ్‌కుమార్ కుటుంబానికి అండగా ఉంటా

- రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః మాజీ మున్సిపల్ కౌన్సిలర్, ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రావణ్‌కుమార్ కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటానని రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో జరిగిన శ్రవణ్‌కుమార్ దశ దిన కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ పాల్గొని శ్రవాణ్‌కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణ్‌కుమార్ మృతి బాధాకరమని, కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు అన్నారు. కాంగ్రెస్ పార్టీకి శ్రవాణ్‌కుమార్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీ భవన మరమ్మతులకు ఆర్థిక సాయం



రాజపేట, మేజర్‌న్యూస్ : రాజపేట మండలం బేగంపేట గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ 2లో తరగతి గది పెచ్చులూడి విద్యార్థులకు ఇబ్బందికరంగా మారడంతో విషయం తెలుసుకొని చలించి పోయిన బీజేపీ జిల్లా నాయకులు, సామాజికవేత్త, జెల్ల ఫౌండేషన్ చైర్మన్ జెల్లా పరమేష్ గౌడ్ తరగతిగది మరమ్మత్తుల కోసం రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెల్లా పరమేష్ యువసేన సభ్యులు కొత్తపల్లి ప్రసాద్, పేట నగేష్, పల్ల పవన్, చిన్నం బాలస్వామి, తులసి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఊకొండి గురువయ్య ధశదిన కర్మలో పాల్గొన్న కేతావత్ బీల్యానాయక్

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల పరిధిలోని పోలేపల్లి రాంనగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఊకొండి యాదగిరి తండ్రి ధశదిన కర్మ కార్యక్రమంలో పాల్గోని నివాళులు అర్పించి, గురువయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యానాయక్ ఈ కార్యక్రమంలో పడకంటి రాజు గౌడ్, నక్కనమోని మల్లయ్య, పిట్టల రాములు, వెంకటయ్య, వెంకటేష్, గణేష్, దేశ్యనాయక్, జైపాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చక్రయ్య కుటుంబానికి అండగా ఉంటాం

## తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

నూతనకల్, మేజర్‌న్యూస్ : ఇటీవల హత్యకు గురైన మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మెంచు చక్రయ్య కుటుంబాన్ని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ గురువారం పరామర్శించి ఆర్థిక సహాయంగా లక్ష రూపాయలను అందజేసి అనంతరం మాట్లాడారు. చక్రయ్య కుటుంబాన్ని పార్టీ పరంగా, ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని నిందితులను అతి త్వరలో పట్టుకొనే విధంగా చర్యలు తీసుకుని నిందితులకు కఠిన శిక్ష పడే విధంగా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జన్నారెడ్డి వివేక్ రెడ్డి, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుద సుదాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, జిల్లా నాయకులు దరిపల్లి వీరన్న, ఇరుగు కిరణ్ కుమార్, కనకటి పల్ల వెంకన్న, మండల పార్టీ ఉపాధ్యక్షులు తొణుకునూరి సైదులు గౌడ్, ఎలిమినేటి కృష్ణ ప్రశాంత్, రామచంద్రరావు, వెంకన్న పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను సన్మానించిన బీసీ సంఘం నాయకులు



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిసి బిసి రిజర్వేషన్ పెంపుపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీ బిల్లు పై సహకరించిన అన్ని రాజకీయ పార్టీలకు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి స్వీట్లు పంచి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పబ్బు ఉపేందర్ బోస్ మాజీ ఎంపీపీ నూతన రమేష్ రాజు మార్కెట్ డైరెక్టర్ దానయ్య బత్తిని లింగయ్య రాచమల్ల తిరుపతయ్య పబ్బు సురేందర్ కంకల కిష్టయ్య బత్తిని సహదేవ్ ఏమే లింగస్వామి బత్తిని రవి మాజీ ఎంపిటిసి మల్లేశం చిత్తాపురం నరసింహ యువజన సంఘం నాయకులు బత్తిని చిన్న నాగేష్ బీసీ నాయకులు బుడిగె మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన 2000 మందికి ఇంటి పట్టాలు ఇవ్వాలి

## - స్థానిక శాసనసభ్యులు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

## - సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు




భువనగిరి, మేజర్‌న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భువనగిరి పట్టణ సమితి సమావేశం చింతల మల్లేష్ అధ్యక్షతన సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగినది. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు పాల్గొని మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో నిరుపేదలు అర్హులైన వారు గత సంవత్సరం నుండి ఇంటి నివేశన స్థలాలు ఇండ్లు కావాలని ఇల్లు మంజూరు చేయాలని ఆందోళన నిర్వహిస్తున్నారు. భువనగిరి పట్టణానికి సమీపంలో ప్రభుత్వ భూములు ఖాళీగా ఉన్నాయని, ఇట్టి భూములన్నింటినీ సర్వే చేయించి అర్హులైన జాబితాలోని వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఫిబ్రవరి 1వ తేదీన స్థానిక శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డిని సిపిఐ జిల్లా కార్యాలయానికి ఆహ్వానించాం. ఈ సందర్భంగా శాసన సభ్యులు అనిల్ కుమార్ రెడ్డి నివాసాలు లేని లబ్ధిదారులందరితో ముఖాముఖి విషయాలు తెలుసుకున్నారు. మార్చి నెలాఖరు వరకు సర్వే చేయించి అర్హులైన వారందరికీ పట్టాలు ఇప్పించేదాన్ని కొరకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని అన్నారు. ప్రభుత్వంలో ఉన్నారు కాబట్టి శాసనసభ్యులు వందలాది మందికి పట్టాలు ఇప్పించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. భువనగిరి పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలు పరిష్కరించుటకు 100 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిధులు మంజూరు కోసం భువనగిరి పురపాలక కార్యాలయం ముందు సిపిఐ పట్టణ సమితి కామ్రేడ్ ఏశాల అశోక్ పుట్ట రమేష్ నాయకత్వంలో నిరాహార దీక్షల ద్వారా నిరసనలు తెలియజేశారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ సిపిఐ భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తువుల అభిలాష్, పట్టణ కార్యవర్గ సభ్యులు చింతల పెంటయ్య, చొప్పరి సత్తయ్య, బద్దం వెంకటరెడ్డి, గుండెబోయిన స్వామి, ఏదునూరు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి విద్యార్థికి విజయ రామారావు సహాయం

## హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగం పొందిన రాజు





మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో ఉన్న ఎన్ రిచ్ బీఈడీ కళాశాల విద్యార్థి వరి కుప్పల రాజు ఇటీవల విడుదలైన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఫలితాల్లో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్ 2 ఉద్యోగం సాధించారు. గట్టుప్పల గ్రామానికి చెందిన రాజు నిరుపేద కుటుంబా నికి చెందిన వ్యక్తి. మొదటినుండి చదువులో చురుకుగా ఉండే రాజుకు పుట్టుకతోటే 100% కంటిచూపు లోపంతో బాధపడేవారు. అయినా లోపాన్ని లెక్కచేయకుండా క్రమశిక్షణతో చదువులో ఎప్పుడు ముందుండేవారు. ఎన్రిచ్ కళాశాలలో బీఈడీలో జాయిన్ అయ్యారు. ఆర్థిక ఇబ్బందులతో కళాశాల ఫీజుకు సంబంధించి కొంతమేర చెల్లించలేక ఇబ్బందులు పడుతున్న సమయంలో విష యం తెలుసుకున్న ఎన్రిచ్ బీఈడీ కళాశాల చైర్మన్ పొనుగోటి విజయ రామారావు అతనితో మాట్లా డారు. రాజు తండ్రి డయాలసిస్ చేయించలేక ఇబ్బందులు పడడం అతని తల్లి కూలి పనికి వెళ్తే గాని కుటుంబ పోషణ నడవడం కష్టసాధ్యమైంది. రాజు టాలెంట్ గుర్తించిన విజయరామారావు ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు కష్టపడి చదివి ఉద్యోగం సాధించమని అతనికి భరోసా కల్పిం చారు. ఇటీవల ప్రకటించిన టీజీపీఎస్సీ ఫలితాల్లో రాజు హాస్టల్ వెల్ఫేర్ గ్రేడ్ 2 సాధించడంతో అతని స్నేహితులు కుటుంబ సభ్యులు ఆయనకు అభినందనలు తెలిపారు.

# సిఎం సహాయనిధి పేదలకు వరం



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి సహాయనిది పేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ అన్నారు. లెంకలపల్లికి చెందిన కొందరు అనారోగ్యానికి గురై ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకోగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన చెక్కులను బిచ్చుల శ్రీదేవి 27,000, వరికుప్పల గంగయ్య 7500, ఐతగోని పింకీ 5000 రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఏర్పుల శ్రీశైలం, చాపల రవి, ఐతగోని వెంకన్న, పెంబళ్ల గిరి, మేతరీ శంకర్, పెంబళ్ల లింగయ్య, పగిల్ల హరీష్, దాసరి వెంకన్న, దామెర మల్లేష్, చాపల మల్లయ్య, ఎర్పుల వెంకన్న, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శ్రీ వేంకటేశ్వర స్వామివారికి తిరుప్పావడ సేవ



భువనగిరి, మేజర్‌న్యూస్ : శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణ ఫాల్గుణ మాసం కృష్ణ పక్షము శిశిర ఋతువు షష్టి గురువారము మార్చి 20వ తేదీ అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ఠ దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్ప మాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో అష్టలక్ష్మి మండపంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణ గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా ఉండడం. స్వామివారికి జరిపే అన్నకూటోత్సవాన్నే తిరుప్పావడ అంటారు. ప్రతి గురువారం నైవేద్య సమయంలో తిరుప్పావడ జరుగుతుంది. అప్పుడు సుమారు 450 కిలోల అన్నప్రసాదాన్ని, లడ్డు,వడ, తదితర పిండివంటలను శ్రీవారికి నైవేద్యం చేస్తారు. వేదమంత్రోచ్ఛారణలతో అర్చించి కర్పూరమంగళ హారతులు సమర్పించారు. ఉదయం 10:30లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో, పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామి వారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని ఆర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు శ్రీవారిని నయనానందకరంగా దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యే

చౌటుప్పల్,మేజర్‌న్యూస్: బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు సూర్యాపేట జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి వెళ్తుండగా గురువారం పట్టణంలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడెడి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి, చింతల దామోదర్‌రెడ్డి, గిర్కటి నిరంజన్‌గౌడ్,బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, పెద్దిటి బుచ్చిరెడ్డి, కర్నాటి వెంకటేశం,మాధవరెడ్డి, మల్లేష్, అయోధ్య, బాలరాజు, మహేశ్వర్‌రెడ్డి,వెంకటేష్ పాల్గొన్నారు.



# మందకృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్: ఎంఆర్‌పిఎస్ చే సిన 30 సంవత్సరాల ఉద్యమ ఫలితం ఫలించిందని ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు యడవల్లి అరుణ్ మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో చట్టం చేయడటం పట్ల గురువారం మండలంలోని పెంచికల్‌దిన్నె గ్రామంలో ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ చిత్రపటానికి పలువురు ఎంఆర్‌పిఎస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు.కార్యక్రమంలో దోరేపల్లి వెంకటేశ్వర్లు, వట్యూరి భార్గవ్,ఒగ్గు సైదులు, వీరబాబు, పిచ్చయ్య, పసుపులేటి కృష్ణమూర్తి, సురేష్‌బాబు, చంద్రయ్య, లచ్చయ్య, సైదులు పాల్గొన్నారు.

# పది పరీక్షకు వేళాయె. అన్ని ఏర్పాట్లు పూర్తి

## కోదాడ పట్టణంలో 11 పరీక్ష కేంద్రాల ఏర్పాటు

### పరీక్షకు హాజరుకానున్న 2084 మంది విద్యార్థులు — ఎంఈఓ సలీం షరీఫ్



కోదాడ, మేజర్‌న్యూస్ : పదవ తరగతి పరీక్షలకు సమయం ఆసన్న మైంది. నేటి నుండి ప్రారంభం కానున్న పరీక్షలకు కోదాడ పట్టణంలో 11 పరీక్ష కేంద్రాల్లో పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించ డానికి అన్ని చర్యలు చేపట్టినట్లు మండల విద్యాధికారి సలీం షరీఫ్ గురువారం ఒక పట్టణంలో తెలిపారు. కోదాడ, అనంతగిరి మండలాలకు చెందిన 18 ప్రభుత్వ పాఠశాలలు 27 ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 2084 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. కాగా ఇందులో 1286 మంది బాలురు 798 మంది బాలికలు పరీక్షలు రాయ నున్నారన్నారు. పరీక్షల నిర్వహణకు గాను 132 మంది ఇన్విజిలేటర్లను 44 మంది చీఫ్, డిపార్ట్మెంటల్ ఆఫీర్లను అధికారులు నియామకం చేశారని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్ సౌకర్యం, బెంచీలు ఏర్పాటు చేశామ న్నారు. ఆరోగ్య సంరక్షణకు ఒక ఏఎన్ఎం పరీక్షా కేంద్రంలో హెల్త్ కిట్టుతో సేవలందించనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రానికి 100 మీటర్ల దూరంలో ఇతరులను అనుమతించకుండా 144 సెక్షన్ ను పోలీసు శాఖ ఆధ్వర్యంలో అమలు చేయనున్నట్లు తెలిపారు. కోదాడ పట్టణంలోని కోదాడ టాలెంట్ స్కూల్ యొక్క అడ్రస్ కోదాడ టాలెంట్ స్కూల్ (కేటీఎస్) పాఠశాల విజయవాడ రోడ్డులో ఉంటుందని సంబంధిత విద్యా ర్థులు గమనించాలన్నారు. పరీక్ష ఉదయం 9:30 నుండి 12.30 గంటల వరకు నిర్వహించబడుతుందని, ఈ సమయంలో పట్టణంలో జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలని కోరారు. ఎటువంటి ప్రశ్న పత్ర లీకులకు ఆస్కారం లేకుండా ప్రశ్న పత్రం పైన క్యూఆర్ కోడ్ను అమలు పరుస్తు న్నారని, ప్రశ్న పత్రాలను సీసీ కెమెరా నిఘా నీడలో తీయడము మరియు క్లోజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. పరీక్షలు సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టినట్టు తెలిపారు.

**చింతపల్లి :** పదవ తరగతి పరీక్షలు నేటి నుండి ప్రారంభమైనట్లు చింత పల్లి మండల విద్యాశాఖ అధికారి నిరుడు అంజయ్య అన్నారు. మొత్తం విద్యార్థులు 540 చింతపల్లి మండల కేంద్రంలో మూడు సెంటర్లు ఏర్పా టు చేసినట్లు ఆయన తెలిపారు. జడ్.పి.హెచ్.ఎస్.చింతపల్లి 120 మం ది, మోడల్ స్కూల్ 200 మంది, మాతృ స్కూల్లో 220 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు ఎంఈఓ తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మార్చి 21 తేదీన ప్రారంభమై ఏప్రిల్ 4 చివరి పరీక్ష ఉంటుందని ఆయన తెలిపారు.






**నూతనకల్ :** నేటి నుంచి ఏప్రిల్ 4 వరకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, విజయ మేరీ పాఠశాలలలో జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు మండల విద్యాధికారి రాములు నాయక్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 179 మంది విద్యార్థులు, విజయ మేరి పాఠశాలలో 181 మంది విద్యార్థులు, మొత్తం 360 మంది విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరుకానునట్లు వారు తెలిపారు. విద్యార్థుల పరీక్షల నిర్వహణకు సంబంధించిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. పరీక్షల నిర్వహణకు సిఎస్ లుగా కె.కృష్ణయ్య, వై సురేందర్ రెడ్డిలు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లుగా ఎస్ కె.రఫీ, జి కృష్ణారెడ్డిలు వ్యవహరిస్తున్నట్లు వారు తెలిపారు.

### కొనసాగుతున్న శ్రీ అలివేలుమంగ పద్మావతి సమేత

# వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు

### ప్రతిరోజు హెూమాలు, స్వామీజీల ప్రవచనాలు

### ప్రతిరోజు అన్న ప్రసాద వితరణ.. కన్నుల పండుగగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : మాల్ వెంకటేశ్వర్ నగర్ లో కొండ పైన ఉన్న వెంకటేశ్వర స్వామి సన్నిధిలో శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఐదు రోజులుగా నిర్వహిస్తున్నారు. గురువారము మండపారాధన, వేద విన్నపము, చక్ర తీర్థము, తీర్థ ప్రసాద గోష్టి, లక్ష్మీ హయగ్రీవ ఇష్టి హెూమము నిర్వహించారు. సాయంత్రము వెంకటేశ్వర స్వామి ప్రాంగణంలో సర్ప దోష నివారణ, మన సంకల్పం నెరవేరడం కోసం సాయంత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. తర్వాత తీర్థ ప్రసాద వితరణ, అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ ఊరే .లక్ష్మణ్ శ్రీదేవి దంపతులు, ఆలయ ట్రస్టు సభ్యులు, భక్తులు, వ్యాపారస్తులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, పురోహితులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# మోత్కూర్ కాంగ్రెస్ నూతన కమిటీ నియామకం



మోత్కూర్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ ఆధ్వర్యంలో నూతనంగా నియామకమైన కాంగ్రెస్ మండల కమిటీ సభ్యులకు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి నియామక పత్రాలు అందజేశారు. కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు బండ విజయ్ రెడ్డి, పామునుగుళ్ళ రవి, ప్రధాన కార్యదర్శులుగా జినుకల కనకయ్య, బుశిపాక రమేష్, కార్యదర్శు లుగా బత్తిని శేఖర్, కప్పె వెంకన్న, కోశాధికారిగా తీగల నర్సింహారెడ్డి, సహాయ కోశాధికారిగా కోసన ఉప్పలయ్య, కార్యవర్గ సభ్యులుగా చిందాల ఎల్లయ్య,వల్లందాస్ వెంకన్న, మెరుగు నర్సిరెడ్డి,పసునూరి సత్తిరెడ్డి లకు నియామక పత్రాలు అందజేశారు.

### ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగండి

# విజయం మీ సొంతం అవుతుంది

### పదవ తరగతి వార్షిక పరీక్షలు రాస్తున్న చింతపల్లి మండల విద్యార్థులకు శుభాకాంక్షలు

### – కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి, చింతపల్లి మాజీ జడ్పీటిసి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ఆత్మ విశ్వాసంతో ముం దుకు సాగండి విజయం మీ సొంతం అవుతుందని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాం డింగ్ కమిటీ మాజీ చైర్మ న్, చింతపల్లి మాజీ జడ్పి టిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు. రేపటి నుండి మొదలైతున్న 10వ తరగతి పరీక్షలు రాయడానికి సిద్ధమైన విద్యార్థులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. మీ విద్యా ప్రయాణంలో 10 వ తరగతి ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తాయని అన్నారు.కృషి,పట్టుదల,సంకల్పబలం ఉం టే ఏదైనా సాధించగలమని అన్నారు.ప్రశాంతంగా ధైర్యంగా పరీక్షలు రాయాలని ఆమె అన్నారు.

# 10వ తరగతి పరిక్ష కేంద్రాలు ఏర్పాట్లు

తిరుమలగిరి మేజర్ న్యూస్:- మండలకేంద్రంలోని పదవ తరగతి పరిక్ష కేంద్రాలన ఏర్పాట్లు చేశామని ఎంఈవో శాంతయ్య తెలిపారు. గురువారం పదవ తరగతి పరిక్షలపై ఇన్విజిలేటర్‌లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జిల్లాపరిషత్ పాఠశాల, ఫాతిమా, కృష్ణవేణి పాఠశాలలో మొత్తం 623 మంది విధ్యార్థులు హజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దామెర శ్రీనివాస్, శ్రావణ్ కుమార్, విష్ణుమూర్తి, శ్రీనివాస్, యల్లయ్య పాల్గొన్నారు.



సూర్య



# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చేస్తూ, ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం, రాజీవ్ యువ వికాసం కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువకులకు 40 శాతం నుంచి 60 శాతం వరకు రాయితీ రుణాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారము భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని నేతాజీ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ మండల మరియు పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఓబిసి విభాగం మండల అధ్యక్షుడు మక్తాల రమేష్ గౌడ్, ఎస్సి విభాగం అధ్యక్షుడు దాసరి నరసింహ అధ్యక్షతన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్, డిసిసి ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి, జిల్లా నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ కొట్టం కరుణాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మద్ది అంజిరెడ్డి, కుక్క దానయ్య, రేణిగుంట్ల లాలయ్య, ప్రధాన కార్యదర్శిలు తోట శ్రీనివాస్, బోదాసు ఈదయ్య,నాయకులు గోరంటి శ్రీనివాస్ రెడ్డి, గునిగంటి రమేష్ గౌడ్, పకీరు నర్సిరెడ్డి, గునిగంటి వెంకటేష్ గౌడ్, కాసుల వెంకటేష్, జక్కుల శంకర్ యాదవ్, ఇట్టమోని మహేష్ యాదవ్, కుక్క స్వామి, చేన్నబత్తిని బుడ్డ యాదగిరి, మేకల సంజీవరెడ్డి, ముప్పిడి శ్రీనివాస్, కొండమడుగు ఎల్ల స్వామి, భూషణం, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి చేరాల సుధీర్, అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ వర్కాల భానుచందర్ గౌడ్, అసెంబ్లీ కార్యదర్శి రుద్ర చందు, కీర్తి సంజీవ, జినుకల కుమార్, మండల అధ్యక్షుడు గ్యార సందీప్, వైస్ ప్రెసిడెంట్ కర్నాటి గణేష్, సీత సుధాకర్, జినకల జయసూర్య, చేరాల మహేందర్ , బాల నరసింహ, మహేష్, యాదగిరి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

**నల్గొండ అర్బన్ :** విద్యా ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం




రిజర్వేషన్ కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించిన సందర్భంగా నల్లగొండ బీసీ సంక్షేమ సంఘం హర్షం వ్యక్తం చేస్తూ నల్లగొండ గడియారం సెంటర్లో జ్యోతిబాపూలే విగ్రహం వద్ద బాణాసంచా పేల్చి స్వీట్లు పంచి రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలియజేశారు. ఎన్నో ఏళ్లుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో బీసీలు చేస్తున్న పోరాటాన్ని గమనించి రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఇదే స్ఫూర్తితో పార్లమెంటులో ఈ బిల్లు పాస్ అయ్యే విధంగా కృషిచేసి బడుగు బలహీన వర్గాల్లో వెలుగు నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మునాస ప్రసన్నకుమార్, బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వంగూరు నారాయణ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, బిసి సంక్షేమ సంఘం కోశాధికారి జేరిపోతుల రమేష్ గౌడ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగం లక్ష్మీనారాయణ, బీసీ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెబోయిన సతీష్ యాదవ్, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దె నాగరాజు, జిల్లా కార్యదర్శి వల్ల కీర్తి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి మచ్చ నాగరాజు యాదవ్, కొవ్వూరి హరిబాబు, కర్నాటి మచ్చ గిరి, చిలుకూరి శ్రీనివాస్, పున్న తిరుపతయ్య, నామని ఆనంద్, బొల్లం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



**నేరడుగొమ్ము :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్, ఎస్సీ ఉపకులాల వర్గీకరణ బిల్లుకు మంత్రివర్గం ఆమోదం తెలిపి అసెంబ్లీలో బిల్లు పాస్ చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు గాను తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ తరపున, నేరడుగొమ్ము మండల ప్రజల తరపున మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రెండు బిల్లులు పాస్ కావడం హర్షించదగ్గ విషయమని చెప్పారు. అదే విధంగా మరొక్కసారి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని రుజువైందని తెలిపారు. ఎన్నో ఏళ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం చారిత్రాత్మక శుభ పరిణామం అన్నారు. ఈ బిల్లులు విజయవంతంగా పాస్ కావడానికి సహకరించిన ఉప ముఖ్యమంత్రి, మంత్రులకు, ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు ధన్యవాదాలు తెలియజేశారు.

**మునుగోడు :** దశబ్దాలుగా సుదీర్ఘమైన డిమాండ్లను పరిష్కరిస్తూ ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయే విధంగా నిర్ణయాలు తీసుకున్నారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు భీమనపల్లి సైదులు అన్నారు. గురువారం మునుగోడు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ, బీసీ కుల గణనను అసెంబ్లీలో ఆమోదం తెలిపిన మంత్రివర్గానికి కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలుపుతూ సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి దామోదర రాజనర్సింహ, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగ జాతి సోదరుల చిరకాల డిమాండ్ అయిన ఎస్సీ వర్గీకరణ ఒకవైపు, బీసీలకు రాజకీయంగా లబ్ధి చేకూర్చేందుకు బీసీ కులగణన మరోవైపు నిర్వహించి సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మరోసారి రుజువు చేసిందన్నారు. ఎస్సీ వర్గీ కరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు వెలువరించగానే తెలంగాణ ప్రభుత్వం ఏక సభ్య కమీషన్ ద్వారా సమగ్ర అధ్యయనం చేయించి అసెంబ్లీ వేదికగా ఎస్సీ వర్గీకరణకు శ్రీకారం చుట్టిందని వివరించారు. అన్ని వర్గాలకు న్యాయం చేకూర్చే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నదని తెలిపారు.. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి. చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆరెళ్ళ సైదులు,మాజీ సర్పంచులు మిర్యాల వెంకన్న, జాల వెంకన్న, మాధగోని రాజేష్ గౌడ్, పందుల భాస్కర్, జిట్టగోని యాదయ్య,పాల్వాయి జితేందర్ రెడ్డి చెరుకు వెంకన్న, వనం యాదయ్య, మేకల మల్లయ్య. పండ్ల బండి సైదులు, ముచ్చపోతుల నరసింహ, పోగుల ప్రకాష్, ముచ్చపోతుల శ్రీను, జనిగల ముత్యాలు,బాసరాజు యాదగిరి పాల్గొన్నారు.

**కోదాడ :** కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు, ఎస్సీ వర్గీకరణ చేస్తూ అసెంబ్లీలో ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కోదాడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం సంబరాలు ఘనంగా నిర్వహించారు. కోదాడ పట్టణంలోని రాజీవ్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఫ్లెక్సీలకు బీసీ నాయకులు, దళిత సంఘ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నదని తెలిపారు. గత 30 ఏళ్లుగా వర్గీకరణ కోసం పోరాడుతున్న మాదిగల కలను నెరవేర్చుమన్నారు. బీసీలకు గతంలో ఎన్నడూ లేని విధంగా 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ఆమోదించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు, పారా సీతయ్య, ఎర్నేని బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ, వైస్ చైర్మన్ బషీర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వర రావు, చింతలపాటి శ్రీనివాసరావు, కే.ఎల్.ఎన్. ప్రసాద్, పాలూరి సత్యనారాయణ, ఆవు దొడ్డి ధన మూర్తి, చింతా బాబు, ఈదుల కృష్ణయ్య, పంది తిరపయ్య,మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.




**చౌటుప్పల్ :** సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎస్సీ సెల్ బ్లాక్, మండల కమిటీల అధ్యక్షులు ఊదరి నరసింహ, ఊదరి శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో ఎస్సీ,బీసీ కులగణను అసెంబ్లీలో ఆమోదం తెలిపిన మంత్రి వర్గానికి కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులకు ధ న్యవాదాలు తెలుపుతూ సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి దామోదర రాజనరసింహ, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు వెలువరించగానే రాష్ట్ర ప్రభుత్వం ఏకసభ్య కమిషనర్ ద్వారా సమగ్ర అధ్యయనం చేయించి అసెంబ్లీ వేదికగా ఎస్సీ వర్గీకరణకు శ్రీకారం చుట్టారని తెలిపారు. దశాబ్దాలుగా సుదీర్ఘమైన డిమాండ్‌ను పరిష్కరిస్తూ సిఎం రేవంత్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోయే విధంగా నిర్ణయాలు తీసుకుని బలహీనవర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేయడం పట్ల కొనియాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు ఊదరి నరసింహ, గుడ్డేటి యాదయ్య, బక్క శ్రీనాథ్, వెంకటేష్,నరసింహ,లక్ష్మయ్య, గంగా రాములు,దశరథ పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డి అన్నారు.గురువారం మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో రూ.20 లక్షల ఎన్‌ఆర్‌జిఎస్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మండలాన్ని అన్ని రంగాల్లో ముందు ఉంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. మంత్రి ఉత్తమ్ సహకారంతో గ్రామాల అభివృద్ధి జరుగుతుందన్నారు.త్వరలో తెల్లరేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు రామాంజీగౌడ్, జుట్టుకొండ సత్యనారాయణ, షేక్ మున్నీసాచాంద్‌మియా, బాల్తూరి సందీప్, పాకాల పరమేష్,కీత సోమయ్య,షేక్ మీరా,పెండెం ముత్యాలుగౌడ్,నర్సింగ్ వెంకటేశ్వర్లు, సాగి నరసింహారావు,బానోతు వెంకటేశ్వర్లు,బొల్లపల్లి సైదులు, సాంబయ్య, వెంకన్న, అంజయ్య,సైదులు, కృష్ణమూర్తి, వెంకయ్య, సైదులు, శ్రీను,వెంకన్న పాల్గొన్నారు.

# రామలింగయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః మండలంలోని తాళ్లమల్కా పురం గ్రామానికి చెందిన యరగాని రామలింగయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డి అన్నారు.గురువారం అనారోగ్యంతో మృతి చెందిన రామలింగయ్య మృతదేహాన్ని ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు.కార్యక్రమంలో గుండు రామాంజీగౌడ్, పెండెం ముత్యాలు,చాంద్‌పాషా, వట్టికూటి బాబు,రాతికింది అంజయ్య,యమగాని సైదులు,వెంకులు,బానోతు శివ,రాతికింది అంజయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# సేవారంగంలో వాసవిక్లబ్‌ను అగ్రగామిగా తీర్చిదిద్దుతా

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః సేవారంగంలో జిల్లాలోని వాసవిక్లబ్‌లను ఇతర జిల్లాల కంటే అగ్రగామిగా తీర్చిద్దిడమే లక్ష్యమని వాసవిక్లబ్ సూర్యాపేట జిల్లా గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎస్‌ఆర్‌కె అపార్టుమెంట్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. నేరేడుచర్ల వాసవిక్లబ్ అధ్యక్షురాలిగా సేవారంగంలో అడుగుపెట్టి వివిధ హోదాలలో పనిచేసి వాసవిక్లబ్ 104 ఏ గవర్నర్‌గా ఉన్నత లక్ష్యాలతో పదవీ బాధ్యలు చేపట్టానన్నారు. క్లబ్ నియమనిబంధనలకు అనుగుణంగా ప్రతి ఏడాది మూడు క్యాబినేట్ సమావేశాలు నిర్వహించి భవిష్యత్తుల సేవా కార్యక్రమాలపై విస్తృత స్థాయిలో చర్చలు జరపాల్సి ఉంటుందన్నారు. ఈ నెల 23న మిర్యాలగూడలోని ఎంవిఆర్ ఫంక్షన్ హాల్‌లో తొలి క్యాబినేట్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు, సమావేశానికి ఐఈసి ఆఫీసర్ విద్యా సంకల్ప్ దర్శి శ్రీనివాసారవుగుప్త హాజరవుతారని తెలిపారు. సమావేశానికి జిల్లాలోని అన్ని హోదాలు కలిగిన జిల్లా క్యాబినేట్ సభ్యులు, వాసవీ,వనితా క్లబ్‌ల పిఎస్‌టిలు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. నిక్షయ కార్యక్రమంలో భాగంగా నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. సమావేశంలో వాసవి,వనితా క్లబ్‌ల అధ్యక్షులు ఈగ శ్రీనివాసరావు, గరిణె జ్యోతి, ఐత సుమంత్, రాచకొండ శ్రీనివాసరావు, కందిబండ శ్రీనివాసరావు, గెల్లి లక్ష్మీనరసింహారావు, కొత్తా లక్ష్మణ్, కందిబండ వాసంతి,గెల్లి లక్ష్మి ప్రసన్న, చిత్తనూరు సత్యనారాయణ, గోళ్ల సుధాకర్ పాల్గొన్నారు.

సూర్య



# కేటీఆర్‌కి ఘన స్వాగతం పలికిన బిఆర్ఎస్ శ్రేణులు





భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : బిఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సంబరాల విజయానికి దిశానిర్దేశం చేయడానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు రాష్ట్రవ్యాప్త పర్యట నలో బాగంగా సూర్యాపేట పర్యటనకు వెళ్తున్న సంధర్భంగా గురువా రము విజయవాడ హైవే (పోచంపల్లి) కొత్తగూడెం క్రాస్ రోడ్డు వద్ద భువనగిరి మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పైళ్ల శేఖర్ రెడ్డి నాయకత్వములో బిఆర్ఎస్ మండల, పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ ఎలిమి నేటి సందీప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, బూడిద బిక్షమయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు చింతల వెంకటే శ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కోటపుష్పలత మల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ బాత్క లింగస్వామి, పట్టణ అధ్యక్షుడు సీత వెంకటేశం, నాయకులు ముత్యాల మహిపాల్ రెడ్డి, పగిళ్ల సుధాకర్ రెడ్డి, చిలువేరు బాల నరసింహ, కర్నాటి అంజమ్మ, తంతరపల్లి వెంకటేష్, సీత శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**- కలెక్టర్‌తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే**







మోత్కూర్, మేజర్‌న్యూస్ : అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. గురు వారం మండలంలోని పాటిమట్ల గ్రామంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి ఇంది రమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన, భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇల్లు లేని ప్రతి నిరుపేద, మధ్య తరగతి కుటుంబం సొంత గృహాలలో నివసించాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. పాటిమట్ల గ్రామానికి 46 ఇందిరమ్మ ఇండ్లు మంజూర య్యాయని లబ్ధిదారు ఇండ్లను నిర్మించుకోవాలని అన్నారు. గ్రామంలో ఇప్పటివరకు ఐదు కోట్ల రూపాయల రుణమాఫీ జరిగిందన్నారు. 30 ఏళ్లుగా పోరాడుతున్నటువంటి బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ పై పరిష్కారం చూపించారని దేశంలోనే ఎవరూ చేయని సాహసం చేసి అందరికీ న్యాయం జరిగే విధంగా వర్గీక రణ చేశారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనతో అన్ని వర్గాల సంక్షేమానికి పాటు పడుతున్నారన్నారు. అనంతరం కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టే పథకాలు అర్హులకు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. తెలంగాణ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని వివరించారు. కార్యక్రమానికి ముందుగా మోత్కూర్‌లోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ బ్రహ్మో త్సవాలలో ఎమ్మెల్యే కలెక్టర్‌తో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆలయ కమిటీ బృందం తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే కుంభం చేతుల మీదుగా

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ఈ సందర్భంగా మండలానికి చెందిన 73 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణి చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు.ముఖ్యంగా వ్యవసాయాన్ని పండుగ చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, అందులో భాగంగా రైతులకు రుణమాఫీ, రైతుభరోసా, రైతుబీమా, పంటల బీమా పథకాలతో రైతన్నలను ఆదుకుంటుందన్నారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు మార్కెట్ కమిటీ చైర్మన్ భుక్య భీమానాయక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి కంకల కిష్టయ్య నాయకులు పబ్బు ఉపేందర్ బోస్ బాతరాజు బాలనరసింహ చిలుగూరి సత్తిరెడ్డి గుర్రం లక్ష్మారెడ్డి చెరుకు శివయ్య గౌడ్ ఎలిమినేటి సత్యనారాయణ ఈతప రాములు జంగం శంకరయ్య మామిడి సత్తిరెడ్డి బత్తిని లింగయ్య సహదేవ్ కాసుల వెంకన్న కొండూరు సాయి కొండూరు భాస్కర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మైసొల్ల ప్రవీణ్ కుమార్ ఎండి సయ్యద్ యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ సంకెళ్ళ మైసమ్మ జాతరకు ఎమ్మెల్యేకి ఆహ్వానం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని ఇంద్రియాల గ్రామం లోని శ్రీ శ్రీ శ్రీ సంకెళ్ళ మైసమ్మ అమ్మవారి జాతర ఆహ్వాన పత్రికను గురువారము భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిసి అందజేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండి కృష్ణ, టింగిల్ కార్ వెంకటేష్, మాజీ ఉప సర్పంచ్ ఉడుతల సాయిరామ్ యాదవ్, చింతల రామకృష్ణ, బద్దం రాజేశ్వర్, ఎర్ర లక్ష్మణ్, ఎర్ర విక్రమ్, బోయిని రాజు యాదవ్, గుగులోత్ శ్రీహరి, వంగేటి జంగారెడ్డి, పెద్దిరెడ్డి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# శ్రవణ్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః మున్సిపల్ ఫ్లోర్ లీడర్, 11 వార్డు మాజీ కౌన్సిలర్ కస్తాల శ్రావణ్ ఇటీవల రోడ్డు మృతి చెందడం జరిగింది. గురువారం పట్టణంలో జరిగిన సంతాప కార్యక్రమంలో నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు షేక్ సైదా, గౌడ సొసైటీ అధ్యక్షులు,19వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వల్లపుదాసు కృష్ణగౌడ్ పాల్గొని శ్రవణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రవణ్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీకి ఆయన అందించిన సేవలు ఎనలేనివన్నారు.

# యాదమ్మ మృతి పట్ల సంతాపం

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూరు బిజెపి మండల అధ్యక్షుడు గుదే మధుసూదన్ యాదవ్ తల్లి గుదే యాదమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించడం పట్ల ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ ఆమె కుటుంబాని గురువారం బిజెపి పట్టణ నాయకులు సందర్శించి ఆమె మృతికి సంతాపం వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షురాలు చాడా మంజుల, సీనియర్ నాయకులు కొణతం నాగార్జున రెడ్డి, సజ్జనం మనోహర్, చేకూరి మల్లేశం, జినుకల దశరథ తదితరులు పాల్గొన్నారు.

